క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడిగా ఉమా


ఉమా మహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌ సీపీ సెంట్రల్‌ ఎగ్జిక్యూటివ్‌ కౌన్సిల్‌ సభ్యుడిగా కళ్యాణదుర్గానికి మాదినేని ఉమా మహేశ్వర నాయుడు ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. తనపై ఎంతో నమ్మకంతో సీఈసీ పదవి ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

వైఎస్సార్‌సీపీ ఎస్‌ఈసీ మెంబర్‌గా గౌని



రాయదుర్గం: పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గౌని ఉపేంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ స్టేట్‌ ఎగ్జిక్యూటివ్‌ కౌన్సిల్‌ (ఎస్‌ఈసీ) మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా సమర్థవంతంగా పనిచేస్తానని ఉపేంద్రారెడ్డి తెలిపారు. మాజీ సీఎం వైఎస్‌ జగన్‌, పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌ రెన్యూవల్‌ చేయాలి


ముఖానికి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు

ఉరవకొండ: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌ రెన్యూవల్‌ చేయాలని ఆర్డీటీ పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్‌ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ముఖానికి నల్లబ్యాడ్జీలు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు ఎంతో ముఖ్యమైన ఆర్డీటీను కాపాడుకొనేందుకు అన్నీ ప్రజాసంఘాలు ఒక్కతాటిపైకి రావాలన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఎను పునరుద్ధరించే వరకూ పోరాడతామన్నారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి నాయకులు మీనుగ గోపాల్‌, జగదీష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐసీడీఎస్‌ వార్షికోత్సవం


ఐసీడీఎస్‌ సేవలను వివరిస్తున్న సూపర్‌వైజర్‌ సురేఖ

కూడేరు: సమగ్ర శిశు అభివృద్ధి పథకం 50వ వార్షికోత్సవాన్ని గురువారం జల్లిపల్లిలో ఐసీడీఎస్‌ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. సూపర్‌ వైజర్‌ సురేఖ ఐసీడీఎస్‌ సేవలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు. అలాగే గాంధీజీ జయంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన


మాట్లాడుతున్న ఏఓ శుభకర్‌

కూడేరు: జీఎస్టీ తగ్గింపుపై శుక్రవారం కూడేరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఓ శుభకర్‌ మాట్లాడుతూ కేంద్రం ఎరువులపై 18 శాతం నుంచి 5 శాతానికి, వ్యవసాయ యంత్రాలపై 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు , రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కారు బోల్తా

రాయదుర్గంటౌన్‌: రాయదుర్గం–అనంతపురం జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మారెంపల్లి సమీపంలో కారు అదుపు తప్పి పల్టీ కొట్టిన ఘటనలో రాయదుర్గం మున్సిపల్‌ కమిషనర్‌ డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్‌(38) కు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన రమేష్‌ తన భార్య పుట్టినిల్లు అయిన అవుదట్లకు కారులో వెళ్లి తిరిగి వస్తుండగా కారు అదుపు తప్పి కల్వర్టు పక్కన గుంతలో పడింది. క్షతగాత్రుడిని అనంతపురం తరలించారు.

సందడిగా దసరా


కళ్యాణదుర్గంలో త్రిపుర భైరవి అలంకరణలో అమ్మవారు


కళ్యాణదుర్గంలో మహిషాసుర మర్దనిగా అమ్మవారు

సాక్షిబృందం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో ప్రజలు దసరా పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం జమ్మిచెట్ల వద్దకు చేరుకుని భక్తులు ప్రదక్షిణలు చేశారు. స్వామివార్లను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో భజనలు నిర్వహించారు. బంధుమిత్రుల రాకతో గ్రామాలకు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.


ఉరవకొండ రూరల్‌: విజయలక్ష్మి రూపంలో పెన్నహోబిలం ఉద్భవ మహాలక్ష్మి


ఉరవకొండలో రాజరాజేశ్వరీ అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి


అలంకరణలో ఉద్దేహాళ్‌ దుర్గమ్మ



కూడేరులో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం, గడేహోతురులో విడపనకల్లప్ప, కానికుర్యప్ప, మల్లయ్యస్వామి ఊరేగింపు


ఉరవకొండలో రాజరాజేశ్వరీగా దర్శనమిస్తున్న జగదీశ్వరీ అమ్మవారు


రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లిలో రాజరాజేశ్వరీదేవి రథోత్సవం


రాయదుర్గం: భక్తులతో కిటకిటలాడుతున్న బన్నీ మహంకాళి ఆలయం


రాయదుర్గం: బన్నీ మహంకాళి ఆలయంలో శమీపత్రి ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి తదితరులు


రాయదుర్గం: స్వామివార్లను ఊరేగిస్తున్న దృశ్యం

గాంధీజీ గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్‌: గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మెట్టు తన క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జాతిపిత మహాత్మగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం దిశగా అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసి పాలన చేస్తుండడమే కాక గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్‌ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్‌, కౌన్సిలర్‌ ఫకృద్దీన్‌, మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తాశ బషీర్‌ అహ్మద్‌, ప్రచార కార్యదర్శి తిప్పేస్వామి, వార్డు ఇన్‌చార్జ్‌ గోనబావి నిజాముద్దీన్‌, సోషల్‌ మీడియా కో ఆర్డినేటర్‌ అల్తాఫ్‌, చంద్రశేఖర్‌రెడ్డి, కొలిమి ఆనంద్‌, మల్లికార్జున, భాష తదితరులు పాల్గొన్నారు.


గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఘనంగా గాంధీ జయంతి

కళ్యాణదుర్గం: గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం కళ్యాణదుర్గం పట్టణంలోని గాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ రాజ్‌కుమార్‌, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల కన్వీనర్లు గోళ్ల సూరి, పాలవెంకటాపురం చంద్రశేఖర్‌ రెడ్డి, ఎంఎస్‌ రాయుడు, అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్లు తిరుమల వెంకటేశులు, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, వివిధ అనుబంధ సంఘాల నాయకులు రామిరెడ్డి, మురళి, పాండు, భీమలింగ, దేవ, ఎంఆర్‌పీఎస్‌ చెలిమప్ప తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: గాంధీజీని స్ఫూర్తితో గ్రామాల్లో స్వచ్ఛతను నెలకొల్పుదామని తిమ్మాపురం సర్పంచ్‌ ఓబుళమ్మ పేర్కొన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని కరుట్లపల్లిలోని హైస్కూల్లో గాంధీ విగ్రహానికి సర్పంచ్‌ ఓబుళమ్మ, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రైతులకు ఉపయోగపడే పనులనే గుర్తిస్తాం

కూడేరు: ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు, ప్రజలకు ఉపయోగపడే పనులనే గుర్తిస్తామని ఏపీఓ పోలేరయ్య పేర్కొన్నారు. శుక్రవారం గొటుకూరు, కమ్మూరు, మరుట్ల, ముద్దలాపురం, అరవకూరు, కలగళ్ల పంచాయతీల్లో 2026–27 ఆర్థ/క సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపుపై గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఏ పనులు ఎక్కడెక్క పెట్టాలని ప్రజలు, రైతులతో అధికారులు చర్చించారు. కార్యక్రమంలో ఇంజినీర్‌ రాజేష్‌, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌, టెక్నికల్‌ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామసభలు

శెట్టూరు: మండలంలో ఉపాధి హామీ పథకంలో జరగాల్సిన అభివృద్ధి పనుల కోసం గ్రామసభలు ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని అనుంపల్లి, అయ్యగార్లపల్లి, చింతర్లపల్లి లో గ్రామ సభలు నిర్వహించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఆయా గ్రామాల్లో ఉపాధి థకం ద్వారా చేయవల్సిన పనుల గుర్తింపు, ప్రణాళిక రచన , ప్రజల ఆమోదం కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ జిలానీ బాషా, ఏపీఓ నీరజ తెలిపారు. 4వ తేదీ చిన్నంపల్లి, ఐదుకల్లు, లక్ష్మంపల్లి, ములకలేడు, 7న శెట్టూరు, తిప్పనపల్లి, యాటకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో, 8న బచ్చేహళ్లి, పెరుగపాళ్యం, 9వ తేదీ కనుకూరు, మాకోడికి, గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ పోలేరయ్య

‘అనంత’ను ఎడారి చేయొద్దు

కళ్యాణదుర్గం: పేద ప్రజలకుఆర్డీటీని దూరం చేసి, జిల్లాను ఎడారి చేయొద్దని సేవ్‌ ఆర్డీటీ జేఏసీ నాయకులు కోరారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఆర్డీటీకి కేంద్రం వెంటనే ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌ను పునరుద్ధరించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు తెనగల్లు లింగప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ, జేవీవీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణం, పేద పిల్లలకు కార్పొరేట్‌ విద్య, నాణ్యమైన వైద్యం అందజేసుతన్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు గోళ్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎస్‌ రాయుడు, జి.హనుమంత రాయుడు, పార్టీ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, మున్సిపల్‌ చైర్మన్‌ రాజ్‌కుమార్‌, కౌన్సిలర్‌ లక్ష్మన్న, నాయకులు మురళి, పాండు, జేవీవీ నాయకులు కంబాలపల్లి తిమ్మారెడ్డి, వినియోగదారుల సంఘం నాయకులు చల్లా కిశోర్‌, మాజీ జడ్పీటీసీ రాజగోపాల్‌, ఎమ్మార్పీఎస్‌ చెలిమప్ప, ఆర్డీటీ అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న జేఏసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ, ప్రజాసంఘాల నాయకులు

పారదర్శకంగా ‘భూ రీసర్వే’

కుందుర్పి: భూ రీసర్వే పారదర్శకంగా ఉండాలని కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబు సూచించారు. శుక్రవారం మండలంలోని అప్పిలేపల్లిలో సర్పంచ్‌ అతావుల్లా పర్యవేక్షణలో భూసర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఏళ్ల తరబడి రికార్డుల మార్పిడితో సాగు చేస్తున్న రైతుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు భూముల్లో సాగు వివరాలు తదితర రికార్డులను బట్టి రెవెన్యూ లెక్కల్లో పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ ఓబులేసు, డీటీ తిప్పేస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

‘రీ సర్వే’ సద్వినియోగం చేసుకోండి

బ్రహ్మసముద్రం : రైతులు భూ రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌ సుమతి సూచించారు. శుక్రవారం మండలంలోని భైరసముద్రం గ్రామంలో రీ సర్వేపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు లేకుండా పొలాల్లో హద్దులు, రస్తాలను ఏర్పాటు చేసుకోవలన్నారు. భూముల రీ సర్వే చేయడానికి వచ్చే అధికారులకు రైతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ కుళ్లాయప్ప, ఆర్‌ఐ నాగిరెడ్డి, వీఆర్వో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అనిల్‌, గ్రామ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: భూ రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌ రజాక్‌వలీ తెలిపారు. మండలంలోని భూపసముద్రం గ్రామంలో రీసర్వేను ప్రారంభించి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్‌ఐ రఘు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా రీసర్వే

బొమ్మనహాళ్‌: మండల పరిధిలోని నేమకల్లులో త్వరలో జరగనున్న రీసర్వే పనులు జాగ్రత్తగా చేపట్టాలని, ప్రతి రైతు సర్వేయర్లకు సహకరించాలని తహసీల్దార్‌ మునివేలు సూచించారు. శుక్రవారం గ్రామంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. పొలాలకు హద్దులను చూపించిన అనంతరం రైతుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించాలన్నారు.

నేడు 25, 26 వార్డుల్లో ‘బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ’

రాయదుర్గంటౌన్‌: పట్టణంలోని 25, 26 వార్డుల్లో ‘బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్‌ మేకల శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. జామియా మసీదు వద్ద నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

పనులు సద్వినియోగం చేసుకోండి

కణేకల్లు: ఉపాధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ సుధాకర్‌ పేర్కొన్నారు. మండలంలోని బెణికల్లు, బ్రహ్మసముద్రం, బిదరకుంతం గ్రామాల్లో శుక్రవారం 2025–26 సంవత్సరంలో చేపట్టనున్న పనులను గుర్తించేందుకు అధికారులు గ్రామసభలు నిర్వహించారు. సర్పంచులు కురుబ వన్నప్ప, హనుమంతప్ప, టెక్నికల్‌ అసిస్టెంట్లు, కృపాల్‌, బ్రహ్మయ్య, రమేష్‌, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి


పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్‌: పరిసరాల శుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను వెలకట్టలేనివని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ కార్యక్రమం ముగింపు, మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం మున్సిపల్‌ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు. అంతకు ముందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్‌ మేనేజర్‌ కిశోర్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ రవీంద్రయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ


పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు దశరా పండుగను పురస్కరించుకుని సర్పంచ్‌ రామ్మూర్తి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రభాకర్‌, ఓబన్న, విజయ్‌ తదితరులు పాల్గొన్నారు.

6న ప్రజా వేదిక

శెట్టూరు: సామాజిక తనిఖీలో భాగంగా ఈ నెల 6న ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జిలానీ బాషా తెలిపారు. వారం రోజులుగా 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ, పంచాయతీ రాజ్‌లో జరిగిన పనులకు సోషల్‌ ఆడిట్‌ నిర్వహించిన విషయం తెలిసిందే. తనిఖీ అనంతరం గ్రామసభలు పూర్తి చేశారు. అయితే మండల స్థాయిలో ప్రజావేదిక ద్వారా తనిఖీ బృందం తనిఖీలో బయటపడ్డ విషయాలను నివేదించనున్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపాధి కూలీలు, లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

పంచలోహ విగ్రహం వితరణ


పంచలోహ విగ్రహం అందజేస్తున్న భక్తులు

కుందుర్పి: స్థానిక కుందుర్పమ్మ దేవస్థానికి బెంగళూరుకు చెందిన భక్తులు పలవళ్లి మాల, కృష్ణ దంపతులు విజయ దశమి సందర్భంగా అమ్మవారికి రూ.1.50 లక్షలు విలువ చేసే పంచలోహ విగ్రహాన్ని వితరణ చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళకు అస్వస్థత

గుత్తి రూరల్‌: మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో పాముకాటు వేయడంతో మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఖాజాబీ గురువారం రాత్రి పని నిమిత్తం ఇంటి బయటకు వెళ్లింది. చీకట్లో ఆమె కాలికి పాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్‌ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పుట్లూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో పీడీ శ్రీనివాసరావు శిక్షణలో బాక్సింగ్‌కు సంబంధించి ఎనిమిది మంది విద్యార్థుయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై ప్రధానోపాధాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 1న అనంతపురంలో నిర్వహించిన స్కూల్‌ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రత్యూష, భార్గవి, అంజలి, బిందు, వైష్ణవకుమార్‌రెడ్డి, మణికంఠ, భరత్‌కుమార్‌, విజయ్‌కుమార్‌ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.